www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక




సంపుటి: 2 సంచిక: 93 | గురువారం 30 జూలై 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాటోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ...



**రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం**
**తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు**
**ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ**
**పేపర్ లీక్స్పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు**
**యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ, జూలై 29:** లోక్సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదం పై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్ సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు.వారి సెంటిమెంట?్న అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే దిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి.. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని

2వ పేజీలో...

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు...

**దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు**
**ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ, 29:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి విమ ర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్ట డం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండి పడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉ పయోగించుకుంటామని స్పష్టం చేశారు.

2వ పేజీలో...

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

**కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం**



**న్యూఢిల్లీ, జూలై 29:** ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ ఓఎల్ఎ లు వేగవంతం చేయాలని తెలం గాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క ఆవేశించారు. ప్రభుత్వ కార్య క్రమాలు ప్రులకు చేరువ చేసేందుడు యాక్షన్ ఎలాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడిం దారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ గ్రామ్యయేషన్ ఎలక్షన్స్ పై జిల్లా ఇన్చార్ట్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు.బీఎల్ ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్పై

2వ పేజీలో...

# గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

**ఉత్పాదక సామరథ్యం మెరుగు పర్చాలి**
**చక్కెర పరిశ్రమల పునరుద్దరణ కమిటీతో సిఎస్ చర్చలు**

**హైదరాబాద్,జూలై29:** రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీ యంగా పెంచడంతో పాటు చక్కెర పరిశ్ర మల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామ ర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొంది ంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం గురువారం సచివాలయం లో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది.

2వ పేజీలో...



# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది...

**సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత**
**టీఎస్ జెన్కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న**
**ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ**



**హైదరాబాద్29:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్కోసు పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్

# బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు



**ఎల్ నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం**
**హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్**

**హైదరాబాద్,జూలై29:** హైడ్రాపై మాజీ మంత్రి రేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. బంగాళా ఖాతంలో మునిగిపోయిన వాళ్ళే హెడ్రాము బంగాళాఖాతంలో చేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా అప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ లో కూడా తీవ్ర ఎక్స్ప్రెషనో ప్రధాము ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్**



**న్యూఢిల్లీ,జూలై29:** జాతీయ గేయం వందేమాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొం దింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవ మానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్–1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపా దించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజే యడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు.

2వ పేజీలో...

# కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిఆలయంలో గిరి ప్రదక్షిణ నిర్వహించిన మంత్రులు

**జగిత్యాల 29:** జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం మానేరుకు మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పాడిపంటలతో కళకళలాడాలని, ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంత్రులు, ప్రజాప్రతినిధులకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తుగా గుర్తిద్దాం క్యాన్సర్ను జయిద్దాం

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట 29:** విపంచి ఆడిటోరియంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ప్రారంభించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయించుకోవడం కంటే, రాకముందే గుర్తించి నివారించుకోవడం ఉత్తమ మార్గం అని మాజీ మంత్రి బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు.ప్రారంభ దశలో గుర్తింపే క్యాన్సర్పై విజయానికి కీలకం అన్నారు. సిద్ధిపేటలోని విపంచి ఆడిటోరియంలో సింధూ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న రెండు రోజుల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ. ఆరోగ్యం కంటే గొప్ప సంపద మరొకటి లేదని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స



2వ పేజీలో...

# ముందస్తుగా గుర్తిద్దాం క్యాన్సర్‌ను జయిద్దాం

మొదటిపేజీ తరువాయి...

కంటే ముందుగానే గుర్తించి నివారించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు.క్యాన్సర్ కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు.ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. కేన్సర్ వ్యాధితో కుటుంబాలు అన్ని రకాలుగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లు క్యాన్సర్ కేసుల పెరుగుదలకు కారణమవుతున్నాయి అన్నారు. ఈ శిబిరంలో నిర్వహిస్తున్న మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి పరీక్షలు సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చవుతాయని, ఇక్కడ మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పొగాకు, గుట్కా



పాన్ మసాలా వంటి అలవాట్లు నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని పేర్కొంటూ, అలాంటి అలవాట్లను కుటుంబ సభ్యులకు మాన్పించే బాధ్యత అందరిదని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన హైదరాబాద్ సింధూ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది, నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ...

మొదటిపేజీ తరువాయి...

బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్‌ఎస్‌ఎస్, ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూఆర్‌ఎస్‌ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇకపోతే పేపర్ లీక్ పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది. నిరసన కాదని.. భావ వ్యక్తీకరలు అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రంవిద్యార్థులు మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోకసభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ. అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు. బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఐఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

మొదటిపేజీ తరువాయి...

రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ లను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి రూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు...

మొదటిపేజీ తరువాయి

ఎన్డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహాబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లో-లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది...

మొదటిపేజీ తరువాయి...

జెన్కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.జెన్కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు. ...




# అడవులను కాపాడుకుందాం...వన్యప్రాణులను సంరక్షిద్దాం

**మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్29:** పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ రోజు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, పిసిసిఎఫ్ (డెవలప్ మెంట్) రత్నాకర్ జౌహరి, సిసిఎఫ్ టిజిఎస్ఎఫ్ఎ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్, సిసిఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం పలువురు అటవీశాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు.వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో "ప్రాజెక్ట్ టైగర్" ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టిందని వివరించారు.ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్టానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో నీటి వనరుల అభివృద్ధి, వాటి ఆవాసాల మెరుగుదల, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కవ్వాల్ టైగర్ రిజర్వు లో పులుల సంఖ్యను వృద్ధి చేసేందుకు టైగర్ రీఇంట్రడక్షన్ ను చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ను మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానించి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. దీంతోపాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం వంటి కార్యక్రమాలను అటవీ శాఖ అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు.అడవులను కాపాడుకుందామని, వన్యప్రాణులను సంరక్షిద్దామని, భావితరాలకు పచ్చని తెలంగాణను అందిద్దామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పులుల సంరక్షణకు అటవీ శాఖతో పాటు, ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఫారెస్ట్ అకాడమిలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఉద్దేశించి "అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భావి తరాలకు పచ్చని తెలంగాణను అందించాలి" అని మంత్రి దిశా నిర్దేశం చేశారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రం తో పాటు, నగదు బహుమతిని మంత్రి సురేఖ అందించారు. అదే విధంగా అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రాలేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

# గణనీయంగా చెరకు విస్తీర్ణం పెంపు

మొదటిపేజీ తరువాయి...

సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చెరకు రైతు ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్టంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం 7 కర్మాగారాలు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్టంలో కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. 8 పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 2026727 వ్యవసాయ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన ముడి చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను తక్షణమే సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. మావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ, చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత రైతులకు ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు. చెరకు ద్వారా చక్కెరతో పాటు ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని పేర్కొంటూ, ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

**కరీంనగర్ జూలై 29:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వీవో భవనం పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి వీవో భవనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాల నిర్వహణకు ఈ భవనం దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ వీవీ వరలక్ష్మి, స్థానిక



సర్పంచ్ తాళ్లపల్లి వర్షిణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు గౌడ్, వైస్ చైర్మన్, రామిడి తిరుమల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూర్ సింగిల్ విండో చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేశ్, రఘు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన మాజీ రాజ్యసభ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే




**హైదరాబాద్ జూలై29:** సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాంతారావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం గురించి, తెలుసుకొని ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తరువాత పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి



ఇటీవల ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పదే పదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలె బిల్లుపై మాట్లాడుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణించి, దోషులకు గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు.

R. HINDUSTAN
RNI REG.NO. TELTEL/2021/83468
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

## అధికారులకు అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశం

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 29:** జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ (గ్రిడ్, ఇంట్రా) అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్ లీకేజీలు, సాంకేతిక లోపాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలను సమర్థంగా రూపొందించి, స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను వినియోగిస్తూ ప్రతిపాదిత పనులను వేగంగా అమలు చేయాలని చెప్పారు. గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న వి.బి.జి. రామ్‌జీ పథకంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు



అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యలపై తక్షణ స్పందన కనబరుస్తూ క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, జిల్లా అధికారులు కార్యక్రమాల పురోగతిపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తాం

## జిల్లాలో ఇప్పటికే 90 శాతం పూర్తయింది: కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 29:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ఇప్పటికే 90 శాతం పూర్తైందని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆమె జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న నాలుగు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు హేతుబద్ధీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఏఎస్‌డీ జాబితాను రూపొందించి బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్ల సంతకాలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ వారి సూచనలు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర




ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ఫారాలు అందించని ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు అందించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్‌డీఓ లోకేశ్వర్‌రావు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కలెక్టర్ హరిత ప్రత్యేక చర్యలు

## 26 మంది గిరిజన లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహణ

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 29:** జిల్లాలో గిరిజన మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కింద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర, త్రిచక్ర వాహనాల లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో లాటరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025--26 సంవత్సరానికి గాను గిరిజన మత్స్యకారుల కోసం 21 ద్విచక్ర వాహనాలు, 5 త్రిచక్ర వాహనాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పథకం కోసం జిల్లా వ్యాప్తంగా 491 మంది గిరిజన మత్స్యకారులు దరఖాస్తు చేసుకోగా, పారదర్శకంగా లాటరీ పద్ధతిలో 26 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధిని విస్తరించుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని గిరిజన మత్స్యకారులకు కలెక్టర్ సూచించారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరేలా



అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రభాకర్, మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది, గిరిజన మత్స్యకారులు పాల్గొన్నారు.

# పట్నాపూర్‌లో ఆధ్యాత్మిక వైభవం

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు.. పూలజీ బాబా పల్లకి సేవలో భక్తుల సందడి

**జైనూర్ 29:** జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా ధ్యాన కేంద్రంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో శ్రీ పూలజీ బాబా పల్లకి సేవ నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, ధ్యానారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలకు పంజాబ్, నాందేడ్ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రముఖ భక్తులు మహేందర్ సింగ్, ఎక్బల్ సింగ్ దంపతులు పూలజీ బాబా సమాధి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి సంస్థాన్ అధ్యక్షుడు కేశవ్‌రావు, ఉపాధ్యక్షుడు వమాన్ ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ సింగ్ మాట్లాడుతూ 2013లో శ్రీ పూలజీ బాబా అమృత్‌సర్‌కు విచ్చేసిన సమయంలో ఆయన ఆధ్యాత్మిక మహిమను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని తెలిపారు. పట్నాపూర్ సమాధి మందిరాన్ని




దర్శించడం ద్వారా ఎంతో మనశ్శాంతి లభించిందని, ఇక్కడి ఆధ్యాత్మిక వాతావరణం విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు. అలాగే పంజాబ్‌లోని అమృత్‌సర్ గురుద్వారాను సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే రఘునాథ్, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్యాం నాయక్, సీఐ రమేష్, స్థానిక సర్పంచ్ కాందరే లక్ష్మీ బాలాజీ, కార్యదర్శి శ్రీనివాస్, రంగారావు, సుభాష్, దాదారావు తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న తిర్యాణి 'బాహుబలి'... కనువిందు చేస్తున్న గుండాల జలపాతం..!

,తిర్యాణి 29: వర్షాకాలం వచ్చిందంటే చాలు అటవీ ప్రాంతాలు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తుంటాయి. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలంలో ఉన్న ప్రసిద్ధ గుండాల జలపాతం (బాహుబలి జలపాతం) ప్రస్తుతం భారీ నీటి ప్రవాహంతో పరవళ్లు తొక్కుతోంది. దట్టమైన పచ్చటి అడవులు, ఎత్తైన కొండల మధ్య నుండి ఉప్పొంగుతూ పడుతున్న ఈ జలపాతం సుందర దృశ్యం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. కురుస్తున్న వర్షాల కారణంగా జలపాతం హోరెత్తుతూ ఉద్ధృతంగా కిందికి దూకుతోంది. చుట్టూ పచ్చని చెట్లు, రాతి శిఖరాల మధ్య సాగుతున్న ఈ నీటి ప్రవాహం చూడసొగసుగా ఉంది.



# హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

## సన్నబియ్యం హామీని అమలు చేయాలి
## బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్

తిర్యాణి 29: ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో విద్యార్థులు కనీస సౌకర్యాల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే అన్ని మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్ అన్నారు. బుధవారం తిర్యాణి మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి హాస్టల్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ హామీ అమలు కావడం లేదని విమర్శించారు. ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తన దృష్టికి



తీసుకువచ్చారని తెలిపారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిర్యాణి మండల అధ్యక్షుడు సారా రమేష్ గౌడ్, మండల ఎన్నికల కన్వీనర్ పులి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు తిరుపతి, శ్రీధర్, ఆత్రం గోపాల్, మడావి షైనాషా, తొడసం భాస్కర్, మంగ రాజేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపతి నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలి

## తాటిగూడ గ్రామ పటేల్ టెకం అంబరావు
## సొంతూరిలో మండల అధ్యక్షుడికి ఘన సన్మానం

**తిర్యాణి 29:** తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు కొట్నాక గణపతి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని తాటిగూడ గ్రామ పటేల్ టెకం అంబరావు అన్నారు. గణపతికి ఆయన స్వగ్రామమైన తాటిగూడ (కౌటాగాం గ్రామ పంచాయతీ)లో బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి ఎదిగిన కొట్నాక గణపతి విద్య, సామాజిక సేవ, ప్రజాసేవతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో నాయకత్వ బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషి చేసిన గణపతి ఇప్పుడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం గ్రామ ప్రజలకు ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆశలు, పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టేలా గణపతి పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్నాక గణపతి మాట్లాడుతూ తనకు ఘన సన్మానం నిర్వహించిన గ్రామ పటేల్ టెకం అంబరావు, గ్రామస్తులకు, తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టెకం భారీక్‌రావు, పర్చాకి చిత్రు, కుంరం శంకర్, పర్చాకి ఇశ్రు, టెకం తెలంగారావు, సోయం లింగు, కుంరం జగేరావు, కొట్నాక భీంరావు, ఆత్రం చిత్రు, తోడోసం సోము, సోయం యశ్వంత్‌రావు, టెకం బొజ్జుబాయి, చిక్రం అర్జుబాయి, పర్చాకి సీతాబాయి, ఆత్రం సోంబాయి, కొట్నాక అమరావతి, ఆత్రం ద్రుపతిబాయి తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దు

## ఎదులపాడ్ సర్పంచ్ మడావి పార్వతి అంబరావు

**,తిర్యాణి 29:** భారీ వర్షాల కారణంగా గ్రామ ప్రజలు లోతట్టు ప్రాంతాలు, వాగులు, అడవి ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని ఎదులపాడ్ సర్పంచ్ మడావి పార్వతి అంబరావు అన్నారు. బుధవారం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన చిక్రం సూరు ఇంట్లోకి వరద నీరు చేరడంతో మూడు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆ ప్రాంతంలో కొత్త కల్వర్టు నిర్మించి వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని మండల



అధికారులను కోరారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని ఆమె పేర్కొన్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తహసీల్దార్ శ్రీనివాస్

**తిర్యాణి 29:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తిర్యాణి మండలంలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రొంపల్లి, మాణిక్యాపూర్, చెలిమేల ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి ప్రవాహాలు, చెరువులు, కుంటలు వంటి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలు, పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ



వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులు లేదా గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించాలన్నారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలంతా సహకరించాలని, తమతో పాటు కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

# 38 కేసుల్లో లభించిన 63.621 కిలోల గంజాయి,1 గంజాయి మొక్క దగ్ధం:

## కరీంనగర్ సిపి గౌస్ ఆలం.

**కరీంనగర్ 29:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 38 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 63 కిలోల 621 గ్రాముల గంజాయి మరియు 1 గంజాయి మొక్కను ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమిషనర్ సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు శ్రీనివాస్ జి.వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు రఫీక్, శ్రీలత,ఆర్ఐలు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి అలాగే ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి మరియు ప్రభాకర్ రెడ్డిలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ప్రజారక్షణే ప్రథమ ప్రాధాన్యమని ఎంపిడిఓ, ఎంపిఓ స్పష్టీకరణ.



**మంచిర్యాల ప్రతినిధిజూలై 29:** జైపూర్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలను ఎంపిడిఓ జి.సత్యనారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపురావు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.మండలంలోని పలు వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయని, ప్రజారక్షణ దృష్ట్యా అవసరం లేకుండా ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని కఠినంగా సూచించారు. ముఖ్యంగా వాగులు, చెరువులు, గోదావరి పరిసర ప్రాంతాల వద్దకు మత్స్యకారులు, గ్రామస్తులు అస్సలు వెళ్లవద్దని కోరారు.చేపట్టిన తక్షణ చర్యలు రసూల్‌పల్లె వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రోడ్డుపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనిపై వెంటనే స్పందించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి జెసిబి ద్వారా నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.టేకుమట్ల వాగు, కుందారం పెద్ద వాగు: భారీ వర్షాలకు రోడ్డుపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధికారులు, సర్పంచులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వంతెనలపై ఎవరూ వెళ్లకుండా ప్లాస్టిక్ జాలీతో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.వాతావరణ శాఖ హెచ్చరిక: రానున్న 2 నుంచి 3 రోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జైపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, విద్యుత్ తీగలు, చెట్లు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలని తెలిపారు.లపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఎంపిడిఓ జి.సత్యనారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపురావు, టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్, ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు టి.శ్రీనివాస్, పి.సురేష్, ఎల్.ప్రశాంత్, ఎం.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తమైన పోలీసులు

**మంచిర్యాల ప్రతినిధిజూలై 29:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ఉన్న రాళ్లవాగు ప్రాంతాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాత మంచిర్యాల ప్రాంతానికి రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదకర ప్రాంతాలను పూర్తిగా మూసివేసి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని, మరికొన్ని ప్రాంతాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు సూచించిన ట్రాఫిక్ మళ్లింపులను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలంలో భద్రతకే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ కోరారు. వాతావరణ శాఖ మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు





చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా కోటపల్లి, నీల్వాయి ప్రాంతాల వైపు ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే ఎస్‌డీఆర్‌ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలను మోహరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.అదేవిధంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 30 మంది శిక్షణ పొందిన సిబ్బంది అత్యవసర సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ఏడాది వరదల సమయంలో గ్రామాలు నీటిలో చిక్కుకున్నప్పుడు బోట్ల సహాయంతో విజయవంతంగా సహాయక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించేందుకు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ అందుబాటులో ఉన్నారని కమిషనర్ తెలిపారు.ఈ పరిశీలనలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**మంచిర్యాల ప్రతినిధిజూలై 29:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను బి.ఎల్.ఓ. సూపర్వైజర్లు, ఏ.ఈ.ఆర్.ఓ.లు, ఈ.ఆర్.ఓ.లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నియమ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఒక కుటుంబానికి సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగి ఉండేలా హేతుబద్ధీకరణను చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలు డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు. ఎ.ఎస్.డి. జాబితా తయారు చేసిన తరువాత సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యువరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 81 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సమన్వయంతో ప్రక్రియ వేగవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**,మంచిర్యాల ప్రతినిధిజూలై 29:** జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, ఎయిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసి, జిల్లాలో స్క్రీనింగ్ సేవలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో బహుళ రంగాల కార్యాచరణ వ్యూహం లక్ష్యాలను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని సూచించారు. చికిత్స పరిధిలోకి రాని హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులను గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడంతో పాటు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన బహిరంగ ప్రదేశాలలో స్వీయ ప్రమాద అంచనా క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసి స్వచ్ఛంద పరీక్షలను ప్రోత్సహించాలని, తద్వారా ప్రజలు ప్రమాదాన్ని అంచనా వేసుకుని సమీపంలోని పరీక్షా కేంద్రాలకు స్వయంగా వెళ్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్మికులు, అధిక ప్రమాదం ఉన్న కార్మిక వర్గాల కోసం ప్రత్యేక ఆరోగ్య, హెచ్ఐవి స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక సంరక్షణ, మద్దతు, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హెచ్ఐవి బాధితుల సంక్షేమానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులు సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలో హెచ్ఐవి నియంత్రణ చర్యల పురోగతిని వివరించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలు మరింత చేరువయ్యేలా చెన్నూర్ లో నూతన ఐసీటీసీ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐసీటీసీ కౌన్సిలర్లు, లింక్ ఆర్ట్ సెంటర్ సిబ్బంది, హెచ్ఐవి పాజిటివ్ నెట్‌వర్క్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**,మంచిర్యాల ప్రతినిధిజూలై 29:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, ప్రహరీ గోడ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో నూతనంగా చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కోటపల్లి మండలం అర్జున గుట్ట సమీపంలో గల ప్రాణహిత నది తీరాన్ని సందర్శించి నీటి ప్రవాహం, సమీప పరిస్థితులను మండల తహసిల్దార్ రాఘవేంద్ర, సి.ఐ. కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, నదిలో నీటి ప్రవాహ తీవ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మెనూ అమలు, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించి పాఠశాలకు పంపించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులతో ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులపై సమీక్షించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణుల వివరాలతో జాబితా రూపొందించాలని, గర్భిణుల క్రైస్తవాలు ఆసుపత్రిలోని జరిగే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారితో సమీక్షించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన సహాయ ఆచార్యులు డాక్టర్ సరసిజకు అంతర్జాతీయ పురస్కారం



**కరీంనగర్ 29:** శాతవాహన విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఎం. సరసిజ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డును పాండిచ్చేరి లో జులై 24, 25 తేదీలలో నిర్వహించిన "4వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఢ అవార్డు సెరిమనీ ఫర్ ఉమెన్ రిసెర్చర్స్" కార్యక్రమంలో "ఉమెన్ రిసెర్చర్ అవార్డు" ప్రదానం చేశారు. "వి జి గుడ్ ప్రొఫెషనల్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది.ఈ సదస్సులో డాక్టర్ సరసిజ "గ్రేనర్ కెమికల్ టెక్నిక్యూస్ ఫర్ క్లీనర్ ఎన్విరాన్మెంట్ "అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించగా,పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఆమె చేసిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది.అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం సాధించి విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను పెంచిన డాక్టర్ ఎం. సరసిజను శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి పరిశోధనా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఇలాంటి పురస్కారాలు అధ్యాపకులకు ఎంతో ప్రోత్సాహాన్నిస్తాయని వారు కొనియాడారు.

# కారులో మంటలు



హైదరాబాద్

పివి నరసింహా రావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 278 దగ్గర కారులో మంటలు చెలరేగాయి. వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు స్పందించి నిమిషాల్లో మంటలను అదుపు చేసారు. ఘటనలో కారులోని వారు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఏమీ కాలేదు. కొద్ది సేపట్లలోనే ట్రాఫిక్ ను క్రమబద్దం చేసారు.

# విజయవాడలో సిపిఎం నిరసన ర్యాలీ

విజయవాడ

ఢిల్లీలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయంలోకి పోలీసులు దౌర్జన్యంగా చొరబడి, విద్యార్థి నాయకురాలు ఐషే గోష్ను అక్రమంగా అరెస్ట్ చేసేందుకు చేసిన యత్నాన్ని ఖండిస్తూ... బీసెంట్ రోడ్లో సీపీఐ(ఎం) విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# హైడ్రా కు మద్దతుగా ర్యాలీ

మేడ్చల్

హైడ్రా కు మద్దతుగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర గౌడ్.. మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషర్మెన్ ఆధ్వర్యంలో తమ్మిడి కుంట చెరువు వద్ద ర్యాలీ నిర్వహించారు. వర్షం కూడా లెక్క చేయకుండాన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మద్దత్తు దారులు వచ్చారు. చుట్టుపక్క కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి మద్దతు తెలిపారు. హైడ్రా వల్ల వర్షాకాలం ఇబ్బందులు తప్పాయని కాలనీ వాసులు అన్నారు. హైడ్రా ఉండాల్సిందేనని నినాదాలు చేసారు.